## 185 సిలువ

రా – ఆనందభైరవి (చాయ: వచ్చి గాబ్రియేలు) తా – త్రిపుట

అపు దర్చుకాదు లుప్పొంగిరి – ప్రభుని – విపరీతముగఁ జంపసాగిరి = కృపమాలినట్టి పా – పపు జిత్తమున నిష్ఠు – రపు సిల్వమానిపైఁ – బ్రభుని వేయుట కొప్పి ॥రపు దర్చు॥

1. యెరూషలేమను నూరి బైటను – దుఃఖ – కరమైన కల్వరిమెట్టను = పరమ సాధుని సిల్వ – పైఁ బెట్టి తత్పాద – కరమధ్యముల మేకు – లరుదుగ దిగఁ గొట్టి ॥రపు దర్చు॥

2. చిమ్మె నిమ్మగు మేని రక్తము – దాని – నమ్ము వారల కెంతో యుక్తము = నెమ్మోము వాడి కెం – దమ్మి పూవలె మస్త –కమ్ము వేటులను ర – క్తము జారి కనుపట్టె ॥నపు దర్చు॥

3. గడి దొంగ లిరువురుని బట్టిరి – ప్రభుని – కుడి యెడమలను సిల్వఁ గొట్టిరి = చెడుగు యూదులు బెట్టు – కడు బాధలను మరియ – కొడు కోర్చుకొని వారి – యెడ దయ విడఁడయ్యె ॥నపు దర్చు॥

– పురుషోత్తము చౌధరి

## 186 సిలువపై క్రీస్తుని ప్రేమ

రా – నాథనామ క్రియ తా – కురుజంపె

ఏ పాప మెఱుఁగని – యోపావన మూర్తి – పాప విమోచకుండ = నా పాలి దైవమా – నా పాపముల కొఱ – కీ పాట్లు నొందినావా ॥యే పాప॥

1. ముళ్లతోఁ గిరీట – మల్లి నీ శిరముపై – జల్లాటమున మొత్తిరా = ముళ్లపోట్లకు శిరము – తల్లడిల్లగ సొమ్మ – సిల్లిపోతివ రక్షకా ॥యే పాప॥

2. కలువరి గిరి దనుక – సిలువ మోయలేక – కలవరము నొందినావా = సిలువ నీతో మోయఁ – తులువలు వేఱొకనిఁ – దోడుగా నిచ్చినారా ॥యే పాప॥

3. చెడుగు యూదులు బెట్టు – పడరాని పాట్లకు – సుడివడి నడచినావా = కడకుఁ కల్వరి గిరి – కడ కేగి సిల్వను – గ్రక్కున దించినావా ॥యే పాప॥





4. ఆ కాల కర్ములు – భీకరంబుగ నిన్ను ఆ కొయ్యపై నుంచిరా = నీ కాలు సేతులు – ఆ కొయ్యకే నూది – మేకులతో గ్రుచ్చినారా ॥యే పాప॥

5. పలువిధంబుల శ్రమలు – చెలరేగఁ దండ్రికి – నెలుగెత్తి మొఱలిడితివా = సిలువపైఁ బలుమాఱు – కలుగుచుండెడి బాధ – వలన దాహము నాయెనా ॥యే పాప॥

6. బల్లిదుండగు బంటు – బల్లెమున నీ ప్రక్క ఁ – జిల్లిఁ బడఁ బొడిచి నాఁడా = ఉల్లోలములవలె – నల్ల నీరుబుకంగఁ – జల్లారెఁగద కోపము ॥యే పాప॥

7. కటకటా పాప సం – కటముఁ బాపుట కింత – పటుబాధ నొంది నావా = ఎటువంటి దీ ప్రేమ – యెటువంటి దీ శాంత – మెటుల వర్ణింతు స్వామి ॥యే పాప॥

– యర్మణశెట్టి దావీదు

## 187 క్రీస్తుని యద్భుత ప్రేమ

రా – సౌరాష్ట్ర తా – ఆది

పాపులయెడ క్రీ – స్తుని ప్రియ మెట్టిదో – పరికింపరె క – ల్వరిగిరిపై = నాపదలను దన – కీగతిఁ బెట్టెడు – కాపురుషుల దెసఁ గనుగొను కృపతోఁ ॥బాపుల॥

1. యెరుషలేము క – న్యలు కొందరు తన – యెదుట వచ్చి యేడ్చుచు నిలువన్ = వరుస నప్పురికి – వచ్చు నాశన గతు – లెరుఁగఁ బలికి వా – రల నోదార్చెను ॥బాపుల॥

2. శత్రువు లటు తనుఁ – జంపుచు నుండఁగ – మైత్రిఁ జూపె సమ్మతి తోడన్ = స్తోత్రముఁ జేసెను – దండ్రీ వీరల – దురిత మెల్ల క్షమి – యింపవె యనుచును ॥బాపుల॥

3. తన ప్రక్కను సిలు – వను వేసిన యొక – తస్కరుఁ డించుక వేఁడు కొనన్ = కనికరము మన – మునఁ బెనగొన ని – చ్చెను మోక్షము తన – తో యుండుటగున్ ॥బాపుల॥